నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 8-12-2023 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# నేడు నేవీ ఫుల్ డే రెహార్సల్స్

## బీచ్ రోడ్డులో ఆంక్షలు



**విశాఖపట్నం, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :**భారత నౌకాదళము నేవీ డే -2023 సందర్భంగా విశాఖ రామకృష్ణ బీచ్ రోడ్లో ఫుల్ డ్రెస్ రెహార్సెల్స్ ను శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, నేవల్ పోలీస్ విభాగాలు అన్ని ఏర్పాట్లు చేసా యి. ఆర్కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం నుండి పార్క్ హెూటల్ జంక్షన్ మిగతా 2లో

# పొత్తు అనివార్యం

## జనసేనకు మద్దతివ్వండి-విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం

## పోరాడతాతప్పనిసరి పరిస్థితుల్లోనే పొత్తు




**విశాఖపట్నం,డిసెంబర్ 7 మేజర్న్యూస్:** విశాఖలో జనసేనాని పవన్ కల్యాణ్..విశాఖపట్నంలో నిర్వహించిన జనసేన బహిరంగ సభలో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం పోరాటం అన్ని జిల్లాలను ఏకం చేసిందని, విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదం ఆంధ్రులను ఏకతాటిపై ఉంచిందని వెల్లడించారు. అలాంటి పరిశ్రమను ప్రైవేటీకరిస్తున్నారన్న నేపథ్యంలో..విశాఖ ఉక్కు గురించి అమిత్ షాతో మాట్లాడితే, ఆయన తన అభిప్రాయాన్ని గౌరవించారని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామని అన్నారు. విశాఖ ఉక్కు భావోద్వేగంతో కూడిన అంశం అని, ఇదే విషయాన్ని కేంద్రం పెద్దలకు వివరించానని పవన్ తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తే అది ఎలాంటి భావోద్వేగ పరిస్థితులకు దారితీస్తుందో తెలియదని వారికి స్పష్టంగా చెప్పానని వెల్లడించారు. తాను ఎప్పుడూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆలోచించలేదని, ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించానని స్పష్టం చేశారు. 2008 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, అయితే, తాను రాజకీయాల్లోకి వస్తే తన వెంట నడిచేది 14 ఏళ్ల కుర్రాళ్లు మాత్రమేనన్న హేళనలను ఎదుర్కొన్నానని వెల్లడించారు. వీళ్లతో మాట్లాడితే ఓట్లు వస్తాయి, వీళ్లకు నమస్కారాలు పెడితే ఓట్లు వస్తాయి అని ఎప్పుడూ ఆలోచించలేదని, తాను వచ్చింది ఓట్ల కోసం కాదని, మార్పు కోసం అని ఉద్ఘాటించారు. ఆశయం ఉన్నవాడికి ఓటమి ఎప్పుడూ భయం కలిగించదని, తాను కూడా ఓటమిని తేలిగ్గా తీసుకున్నానని వివరించారు. పోరాడాను కాబట్టి ఓటమి కూడా తనకు గెలుపులానే అనిపిస్తుందని అన్నారు.

కొందరు పొగడ్తలకు ఉప్పొంగిపోతారేమో కానీ... నేను మాత్రం నాకు తగిలిన ప్రతి దెబ్బకు ఉప్పొంగిపోతాను, ప్రతి ఓటమికి ఉప్పొంగిపోతాను. నేను పనిచేశాను.... కష్టపడ్డాను. వెటకారాలు నాకు తెలుసు, వ్యంగ్యాస్త్రాలు విసురుతారు. నేను వీటన్నింటిని భరిస్తోంది మీ భవిష్యత్తు కోసమే. ఉత్తరాంధ్ర యువత వలసలు ఆగాలి. మొన్న తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో కూడా ఇదే చెప్పాను. తెలంగాణ కోసం 1200 మంది యువత ఆత్మబలిదానం చేసుకున్నారు. కానీ ఏపీలో యువత పోరాట బాట కాకుండా... ఉపాధి కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఇది నాకు చాలా బాధగా ఉంది. వైసీపీ వారికి



151 మందిని ఇస్తే వారు కనీసం జాబ్ కాలెండర్ కూడా ఇవ్వడంలేదు" అని పవన్ పేర్కొన్నారు. ఒక మనిషిని ఎప్పుడూ కేవలం గెలుపు ప్రాతిపదికన అంచనా వేయొద్దని పవన్ స్పష్టం చేశారు. తాను ఓటమి పాలైనప్పటికీ ప్రజల కోసం నిలబడ్డానని, గత పదేళ్లుగా తాను పోరాడుతోంది ప్రజా సమస్యలపైనే అని వివరించారు. "ఈ సమాజం త్యాగాలతోనే నిర్మితమైంది. రాజకీయాలు కలుషితం అయిపోయాయి, అవినీతి చోటుచేసుకుంటోంది అన్న కారణాలతో యువత రాజకీయాలను నమ్మడం లేదు. మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవాలంటే రాజకీయాల్లో మీ పాత్ర ఉండాలి. మీ పాత్ర ఉండాలంటే మీకోసం నిలబడే వ్యక్తులు ఉండాలి. దెబ్బతిన్నా గానీ నిలబడే వ్యక్తులు ఉంటే వ్యవస్థ మారుతుందని నా ప్రగాఢ విశ్వాసం. నేను సినిమాల్లో కొనసాగి ఉంటే నేనింత ఇబ్బంది పడనక్కర్లేదు. కేవలం సినిమాలే చేసుకుంటూ వెళితే నాది చాలా స్వార్థ మైన జీవితం అనిపిస్తుంది. సినిమాలతో నేను కొన్ని వందల కోట్లు సంపాదించుకోగలను, అప్పుడు నేను ఒక్కడినే బతుకుతాను, ఏవో కొన్ని దానధర్మాలు చేయొచ్చు. కానీ మనసుకు తృప్తి మాత్రం లభించదు. మీకు పాతిక సంవత్సరాల భవిష్యత్తును ఇవ్వ గలిగితే నేను సంపాదించే డబ్బు కు వందల రెట్లు అధిక సంతృప్తినిస్తుంది. మీకోసం పనిచేసే వ్యక్తులు కావాలి కదా. నేను అధికారం కోసం ఓట్లు అడగడంలేదు, మార్పు కోసం మిగతా 2లో

# అసైన్డ్ భూములపై శాశ్వత యాజమాన్య హక్కులు

## అర్హత ఉన్నవాటిని 22ఏ జాబితా నుంచి తొలగించాలి

## జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరంబ్యూరో, డిసెంబరు 7, మేజర్న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసైన్డ్ భూములపై శాశ్వత యాజమాన్య హక్కులు కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. అసైన్డ్ భూములకు హక్కుల కేటాయింపు, ఈ ప్రక్రియలో తిరస్కరణకు గురైన అంశాలపై తాశిల్దార్లకు, డిప్యుటీ తాశిల్దార్లకు గురువారం కలెక్టరేట్లో వర్క్షాప్ నిర్వహించారు. తిరస్కరించిన భూ ములపై మండలాల వారీగా జెసి సమీక్షించి కారణాలను తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను జెసి వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ తాశిల్దార్లు ప్రభుత్వం తమకు ఇచ్చిన అధికారాన్ని సక్రమంగా వినియోగించి, 22ఏ జాబితాలనుంచి తొలగించి అర్హులకు భూములపై శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు. ఈ ప్రక్రియలో ఏ ఒక్క చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలో నిబంధనలను పూర్తిగా అర్ధం చేసుకోవాలని, అలాగే విఆర్ఓలు, ఇతర రెవెన్యూ సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు. తిరస్కరించిన అంశాలను కూలంకషంగా మరోసారి పరిశీలించి, రెండు రోజుల్లోగా తుది నివేదికలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, అసైన్డ్ భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించి, వాటిపై శాశ్వత యాజమాన్య హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఇటీవల నిర్ధేశించిన అంశాలను వివరించారు. 2003 సంవత్సరం కంటే ముందు ఇచ్చిన భూములకు మాత్రమే ఈ ఆదేశాలు వర్తిస్తాయని జెసి చెప్పారు. ఆ భూమి ఖచ్చితంగా అసైన్డ్ అయి ఉండాలని, పట్టాదారు లేదా అతని వారసుడి యాజమాన్యంలోనే ఆ భూమి ఉండి ఉండాలని, 22 ఏ జాబితాలో ఉన్న భూములకు మాత్రమే మిగతా 2లో

# రైల్వే జోన్ జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం

**-విశాఖ రైల్వే జోన్ పై ఎంపీ రామ్మోహన్ నాయుడు ప్రశ్నకు**

**సమాధానమిచ్చిన కేంద్రమంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్**

**-కేంద్రం రూ.106 కోట్ల నిధులు కేటాయించినా, రాష్ట్రం 52 ఎకరాల స్థలం ఇవ్వలేదని వెల్లడి**

శ్రీకాకుళం,డిసెంబర్7,మేజర్న్యూస్: సుదీర్ఘ కాలంగా ఉన్న విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కార్యాలయాల ఏర్పాటులో జాప్యానికి కాంణమని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్ వెల్లడించారు. కేంద్రం నుంచి రూ.106.89 కోట్ల నిధులు కేటాయించినా, సరైన స్థలం చూపించక పోవడంతో పనులు ప్రారంభించ లేదని స్పష్టం మిగతా 2లో




# 'విక్కీ'తో రెక్కీ!

## విశాఖ రైల్వే స్టేషన్కు 'నిఘా శునకాలు'!

## మత్తుమందును పసిగట్టే శిక్షణ డాగ్స్ రాక



**విశాఖపట్నం,డిసెంబర్ 7 మేజర్న్యూస్:** గంజాయి, మత్తుమందుల అక్రమ రవాణాపై తూర్పు కోస్తా రైల్వే అధికారులు చెక్ పెట్టనున్నారు. విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా పలు ప్రాంతాలకు గంజాయి సహా వివిధ మత్తు పదార్థాలు అక్రమ రవాణా అవుతున్నట్టు తేలడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మత్తుమందును క్షణాల్లో పసిగట్టే శిక్షణా శునకాల్ని (నార్కోటిక్ ట్రెన్డ్ స్నిఫర్ మిగతా 2లో

# ఓటర్ విచారణ స్పష్టంగా జరగాలి

**తప్పులు లేని ఓటరు జాబితా తయారు కావాలి**

**ఎన్నికల రోల్ అబ్జర్వర్ జే శ్యామల రావు ఆదేశం**

**జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల జాబితా.. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**పార్వతీపురం,డిసెంబర్7, మేజర్న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా స్పష్టమైన తప్పులు లేని వాటర్ జాబితా తయారు చేయాలని జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ మరియు ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే శ్యామల రావు ఆదేశించారు. ఓటర్ విచారణ స్పష్టంగా జరగాలి ఎండార్స్మెంట్ నివేదికతో సరిపోవాలని విచారణ దరఖాస్తులు నిర్దిష్టంగా ఉండి చేర్పు మార్పులు జరిగితే వివరాలు స్పష్టంగా ఉండాలని తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు వివిధ పార్టీల ప్రతినిధులతో మిగతా 2లో

# పొత్తు అనివార్యం

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు అడుతున్నాం. ఇవాళ నేను మీకు మాట ఇస్తున్నా. ఉత్తరాంధ్ర వారికి ఉపాధి అవకాశాలు ఇక్కడే లభించేలా మనస్ఫూర్తిగా నేను కృషి చేస్తాను. ఒక్కసారి నేనేంటో చూడండి... ఉన్న ఒక్క ఎమ్మెల్యే వెళ్లిపోతే, పైగా ఓటమిపాలైతే ఎవరికైనా భయం కలుగుతుంది. కానీ నేను ఇన్నేళ్ల బట్టి వరుస ఓటములను ఎదుర్కొంటూనే ఎదుగుతూనే ఉన్నాను... ఎక్కడ ఆగలేదు. 150 మందితో ప్రారంభమైన జనసేన ఇవాళ ఆరున్నర లక్షల మంది క్రియాశీలక సభ్యులతో కొనసాగుతోంది. అమెరికా గత అధ్యక్షుడు అబ్రహాం లింకన్ మొదట్లో అనేక ఓటములు ఎదుర్కొన్నాడు. న్యాయవాద ఎన్నికల్లో, సెనేటర్ ఎన్నికల్లో, గవర్నర్ ఎన్నికల్లో కూడా ఓడిపోయాడు. చివరికి అమెరికా అధ్యక్షుడు అయ్యాడు. ఆయన అనుభవం ఏం చెబుతుందంటే... మనం అనుక్షణం యుద్ధానికి సన్నద్ధమవుతూ ఎదుగుతూ వెళ్లడమే. దీనికి దగ్గరదారులు అంటూ ఏవీ లేవు. నిలబడి నీ సత్తా చూపించడమే నాయకుడి తాలూకు కర్తవ్యం. ఇప్పటికిప్పుడు నేను వెళ్లి బీజేపీలో చేరితే నేను కోరుకున్న పదవి ఇస్తారు. కానీ, రాష్ట్ర విభజన జరిగిన పదేళ్ల తర్వాత కూడా మనం ఇంకా రాష్ట్ర రాజధాని ఎక్కడ ఉంది? రాష్ట్ర రాజధాని ఏది? అత్తారింటికి దారేది లాగా ఆంధ్రప్రదేశ్ కు రాజధాని ఏది? అని వెతుక్కుంటున్నాం. అత్తారింటికి దారేది అంటూ మూడు గంటల్లో కథ చెప్పేయొచ్చు... కానీ రాజధాని దారేదంటే కథ చెప్పలేం ఇక్కడ! ఇవాళ కూడా ఏపీకి రాజధాని లేదు. ఏపీ రాజధాని గురించి ప్రతిసారి ఢిల్లీ నుంచి ఎవరో ఒకరు చెప్పాలి.

ఈ వైసీపీ నేతలు ఏం చేస్తున్నారు? ఉద్దానం కిడ్నీ సమస్య గురించి నేను వచ్చి చెప్పేంత వరకు మీకు తెలియదా? నన్ను విమర్శించే ఉత్తరాంధ్ర నాయకులను ప్రశ్నిస్తున్నా... ఉద్దానం సమస్యను ఎందుకు పట్టించుకోలేకపోయారు?" అంటూ పవన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా సభకు వచ్చినవాళ్లు జేజేలు పలకడంతో పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా జేజేలు పలికితే ఎనర్జీ వృథా అవుతుందని, ఆ శక్తిని ఎన్నికల్లో ఓట్ల రూపంలో చూపించాలని పిలుపునిచ్చారు

# నేడు నేవీ ఫుల్ డే రిహార్సల్స్

(మొదటి పేజీ తరువాయి)

వరకు నౌకాదళ యుద్ధ విన్యా సములు జరుగుతున్న సందర్భంగా సంద ర్భంగా ఆ రోజు మధ్యాహ్నం 1 నుండి రాత్రి 8 గంటల వరకు సాధారణ వాహనదారులు, యుద్ధ విన్యాసాలు వీక్షించవచ్చని నావికా దళం ప్రకటించింది. అయితే కొన్ని ఆంక్షలు విధిస్తూ వాహనదారులు, పాసులు కలిగిన వాహన దారులు కొన్ని సూచనలు పాటించాల్సిందిగా నగర పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. 1. కలెక్టరేట్ జంక్షన్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ,సిరిపురం జంక్షన్ నుండి ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు మరియు ఆల్ ఇండియా రేడియో జంక్షన్ నుండి ం డౌన్ వరకు, నావెల్ క్యాంటీన్ జంక్షన్ నుండి నావెల్ పోస్టల్ బ్యాటరీ వరకు, పంది మెట్ట జంక్షన్ నుండి నోవాటల్ హొటల్ వరకు, సెంచరీ క్లబ్ నుండి నోవాటల్ హొటల్ వరకు పాసులు లేని వాహనములు అనుమతించబడవని స్పష్టం చేశారు. ఆయా మార్గాల్లో తప్పనిసరిగా ప్రయాణం చేయాలనుకునే వారు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించవలసిందిగా పోలీస్ అధికారులు కోరారు. 2. ఎంవీపీ నుండి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించు సాధారణ వాహనదారులు మరియు సిరిపురం నుండి బీచ్ వైపు వచ్చే సాధారణ వాహనదారులు పార్క్ హొటల్ పక్కనగల ఎంజీఎం గ్రౌండ్ లో పార్క్ చేసి, పార్క్ హొటల్ మీదుగా బీచ్ రోడ్ లోకి రాకుండా బీచ్ లోన ఉన్న ఎంక్లోజర్స్ లోనికి కాలినడకన వెళ్ళవలెను. పార్క్ హొటల్ నుండి ఎటువంటి వాహనాలను బీచ్ రోడ్డులోకి అనుమతించబడవని స్పష్టం చేశారు. 3. వాహనం పాసులు కలిగిన వాహనదారులు వారికి కేటాయించిన ఏపీఐఐసీ గ్రౌండ్ నందు గాని, ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రౌండ్ వద్ద గానీ లేదా ఫుట్ బాల్ గ్రౌండ్లో గాని పార్క్ చేసుకోవలెను. తర్వాత కాలినడకన బీచ్ రోడ్ లోకి తమకు కేటాయించిన ఎంక్లోజర్స్ లోనికి వెళ్ళవలెను. 4. జగదాంబ జంక్షన్ నుండి వచ్చిన వాహనదారులు, సెవెన్ హిల్స్ హాస్పిటల్ నుండి వచ్చే వాహనదారులు, కేజీహెచ్ వైపు నుండి వచ్చు వాహనదారులు కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో గల జిల్లా పరిషత్ ప్రాంగణంలో గాని లేదా ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్ నందు గాని పార్క్ చేసుకొని కోస్టల్ బ్యాటరీ జంక్షన్ మీదుగా బీచ్ రోడ్డు లోనికి రాకుండా బీచ్ లోనే ఉన్న ఎంక్లోజర్స్ లోనికి నడిసి వెల్లవలెను. 5. నేవల్ కోస్టల్ బ్యాటరీ నుండి పార్క్ హొటల్ వరకు నివసిస్తున్న వారు పోలీస్ వారికి సహకరించి ఈ కార్యక్రమమును దిగ్విజయం చేయవలసిందిగా కోరడమైనది. అత్యవసరమైనట్లయితే వారి యొక్క ఆధార్ కార్డును చూపించి వేరే ప్రత్యేక మార్గం లేనట్లయితే వారికి సందర్భాన్ని బట్టి అనుమతిస్తామని వివరించారు

# అసైన్డ్ భూములపై శాశ్వత యాజమాన్య హక్కులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం జారీ చేసిన జీఓ వర్తిస్తుందని జెసి స్పష్టం చేశారు. ఆ భూమి అసైన్మెంట్ జరిగి 20 సంవత్సరాలు పూర్తయి ఉండాలని చెప్పారు. వెబ్ల్యాండ్, పిఓఎల్ఆర్ లాంటి ఏదో ఒక రెవెన్యూ రికార్డుల్లో రైతు పేరు ఉన్నా సరిపోతుందని చెప్పారు. ఒకే సర్వే నంబరులో వేర్వేరు వ్యక్తులకు అసైన్డ్ చేసి ఉన్నట్లయితే, ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారికి సబ్డివిజన్ చేసి, వారి భూమికి హక్కులు కల్పించాలని, 22ఏ జాబితానుంచి తొలగించాలని ఆదేశించారు. డికెటి పట్టాలే కాకుండా, ప్రొవిజనల్ పట్టాలను సైతం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అర్హత ఉన్నవారికి వారి భూములపై శాశ్వత హక్కులు కల్పించి ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా నిబంధనలను పాటిస్తూ రైతులకు మేలు చేకూర్చాలని జెసి కోరారు ఈ వర్క్షాపులో ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్డి అనిత, ఆర్డిఓలు పాల్గొన్నారు

# 'విక్కీ'తో రెక్కీ!

(మొదటి పేజీ తరువాయి)

డాగ్స్) స్టేషన్కు రప్పించారు. అయితే ఇవి విధుల్లో చేరిన తొలిరోజే 12కేజీల గంజాయిని పసిగట్టాయి. విశాఖ టాస్క్ఫోర్స్, ఆర్పీఎఫ్ అధికారులు సంయుక్తంగా ఈ డ్రైవ్ చేపట్టాయి. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్, ఆర్పీఎఫ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ సూచనలతో సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ రఘువీర్ తదితరులు ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని రైల్వే సిబ్బంది చెబుతున్నారు.

**విక్కీ.. ఆ పేరే హీరో**

ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్, ఆయన బృందం ఇక్కడ 'విక్కీ' అనే శిక్షణ పొందిన శు నకం ద్వారా పలు టాస్క్లను ఛేదించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల్ని అక్రమ రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంపై వీరంతా పని చేస్తున్నారు. ఈ నెల 2న 6, 7ప్లాట్ ఫారాలపై కానిస్టేబుల్ సాఫిక్ మహ్మద్, కేఎస్ పాత్రా తదితరులు 'విక్కీ'తో రెక్కీ నిర్వహించారు. దీంతో రెండు బ్యాక్ప్యాక్లో ఆరుకేజీల చొప్పున గంజాయి ఉన్నట్టు వాసన గుప్పుగుప్పుమంది. దీంతో ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ రంగంలోకి దిగిపోయారు. గేట్ నంబర్%--%5ద్వారా ఇద్దరు వ్యక్తులు బ్యాగులు పట్టుకుని ప్లాట్ఫారంపైకి వచ్చే 08552రైలు కోసం వేచి చూస్తున్నట్టు గుర్తించారు. సరిహద్దు ప్రాంతాల్లో సరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైన వ్యక్తుల్ని 'విక్కీ' ద్వారా అడ్డుకోగలిగారు. అధికారుల రాకతో వారు తమ బ్యాగుల్ని వదిలేసి ముందుకు పారిపోయే ప్రయత్నం చేశారు. కానీ విక్కీ, టాస్క్ఫోర్స్ సిబ్బంది నిందితుల్ని చాకచక్యంగా పట్టుకోగలిగారు. 12కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం సంబంధిత పోలీసులకు అప్పగించామని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (రైల్వే) ఏకే త్రిపాఠీ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఓటర్ విచారణ స్పష్టంగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఇటీవల చేపట్టిన కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ సాగిన తీరును బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫామ్ 6,7,8 రా విచారణ ఏ విధంగా చేసింది నాలుగు నియోజకవర్గాల బిఎల్వలతో పరిశీలించి విచారించారు. బూత్ స్థాయిలో అందిన క్లేముల పరిశీలన వ్యక్తిగతంగా సమర్పించారా సుమోటాగా తీసుకొని సమర్పించారా ఒకే ఇంటి నెంబర్ పై ఎక్కువ ఓట్లు అలాగే గుంపు గుప్త దరఖాస్తుల సమర్పణ తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి విచారించారు. మృతి చెందిన వారి ఓట్ల తొలగింపు ఒకే ఫోటో పై నమోదు పరిశీలించారు. జిల్లాలో యువత ఓట్ల నమోదు ప్రక్రియ మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారిక అంచనాల ప్రకారం 37878 యువత నమోదు చేసుకోవలసి ఉండగా కేవలం 8633 మంది మాత్రమే ఓటు హక్కును నమోదు చేసుకోవడం ఆలోచించాల్సిన విషయమని ఈ కోణంలో మరింత అప్రమత్తంగా ఉంది అధిక సంఖ్యలో ఓట్లు నమోదుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జనాభా ఓటరు నిష్పత్తిలో తేడా ఉండకూడదని ఈనెల 26వ తేదీ వరకు అందిన అభ్యంతరాలు క్లేములు పరిశీలించి తుది జాబితా ప్రకటించడానికి చేపట్టాల్సిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో పారదర్శకంగా ఓటర్ జాబితా-కలెక్టర్ నిశాంత్ కుమార్..

జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు పారదర్శకంగా ఓటు జాబితాను తయారు చేశారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో ఫారం 6 కింద 36019 దరఖాస్తులు రాగా 27972 పరిష్కారం అయ్యాయని ఫారం ఏడు కింద 38582 దరఖాస్తులకు 30375 పరిష్కారం చేసినట్లు ఫారం 8 కింద 9457488482 పరిష్కారానికి నోచుకోగా మిగిలినవి వివిధ స్థాయిలో విచారణలో ఉన్నాయని తప్పులు లేని ఆరోగ్యవంతమైన జాబితా తయారీకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ బూత్ స్థాయిలో చేర్చిన కొత్త ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేస్తే ఓటు పట్ల ఆయా పార్టీలకు అవగాహన కలిగి పారదర్శకంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి గోవిందరావు, డిఆర్ఓ వెంకట్రావు, సీతంపేట పార్వతీపురం ఐటీడీఏల పిఓలు కల్పనా కుమారి, శ్రీ విష్ణు చరణ్, ఆర్డీవోలు ఎం లావణ్య, కే హేమలతలు కేఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ కేశవ నాయుడు, టిడిపి పార్టీ ప్రతినిధి వెంకట నాయుడు, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి బాపూజీ నాయుడు, జనసేన పార్టీ

# రైల్వే జోన్ జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు విషయమై శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్ సభలో అడిగిన ప్రశ్నకు.. ఆయనపై విధంగా సమాధానమిచ్చారు. ఇందులో... దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయాన్ని ఎప్పటి నుంచి అధికారికంగా ప్రారంభిస్తారు? నిర్మాణ పనుల పురోగతి? పూర్తి కావడానికి కాల పరిమితి? ఇప్పటి వరకు కేటాయించిన, వినియోగించిన నిధులు? తదితర వాటిపై ప్రశ్నించారు. స్పందించిన రైల్వే మంత్రి.. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) తయారైందని తెలిపారు. ప్రధాన కార్యాలయం నిర్మాణానికి రూ. 106.89 కోట్ల అంచనాలతో పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపామన్నారు. ఇందులో 2023-24 కేంద్ర బడ్జెట్ లో రూ. 10 కోట్లను ఇప్పటికే విడుదల చేశామని ప్రకటించారు. భూ సర్వే, జోన్ ప్రధాన కార్యాలయం, సిబ్బంది నివాస సముదాయం, ఇతర నిర్మాణాలకు అవసరమ్కైన లే అవుట్ ప్లాన్ తయారీ బాధ్యతలను తూర్పుకోస్తా రైల్వే అధికారులకు ప్రకటించామని పేర్కొన్నారు. విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ముడసర్లోవలో 52.2 ఎకరాల భూమిని జోనల్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించామన్నారు. అయితే... భూమిని కేటాయించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అప్పగించలేదని వివరించారు. దీంతో పనుల పురోగతిలో జాప్యం చోటు చేసుకుందని తెలియజేశారు.

# ధాన్యము కొనుగోలు కేంద్రం ప్రారంభించారు



**మెలియాపుట్టి, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** పరశురాంపురం రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించే రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండడం కొరకు రైతు భరోసా కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా మార్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి గారు కి చెందుతుంది అని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి గత ప్రభుత్వంలో అనేక కష్టాలు పడే వారిని రైతు కష్టాలను గుర్తించిన జగన్ మోహన్ రెడ్డి పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుంచే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం సాధారణ వరి రకం ధాన్యం క్వింటాలకి 2183 , గ్రేడ్ ఏ 2203 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. గోని సంచి లేబర్ ఖర్చు రవాణా ఖర్చు ప్రభుత్వము రైతులు ఖాతాలో జమ చేస్తుందని తెలియజేశారు ఈ సంవత్సరం జిపిఎస్ అమర్చిన వాహనాలలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు పూర్తిస్థాయిలో రైతుకి అన్ని సౌకర్యాలు రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరోజినీ ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, వ్యవసాయ అధికారి దానకర్ణుడు, వ్యవసాయ మండల చైర్మన్ అలికాన మాధవరావు వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ పల్లి యోగి, సర్పంచ్ లు ప్రసాద్, ఈశ్వరరావు, గ్రామ ఉద్యాన వ్యవసాయ సహాయకులు శరత్ కుమార్ రెడ్డి, నవీన్, వాసు, షణ్ముఖరావు, ధరణ్, మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో జై గురు దత్త హోమములు

## అన్నసమారాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయం లో గురువారము శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమ ములు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ,కాకడ హారతి, తదిత రపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా షిరిడి సాయిబాబాకు విశేష అర్చన లు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆల య ప్రాంగణం లో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగ కర్త,అసం ఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో ఆలయ అర్చ కులు నల్లకాంతం. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమ ములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఈహోమములు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతా యని అర్చకులు తెలిపా రు. ఈహోమంలో కార్యక్రమం లో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీస భ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్ర మమును నిర్వ హించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తు లకు ఉచితప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు.

# నాగవరం సచివాలయ పరిధిలోనే 20 కోట్లతో అభివృద్ధి

## - ఎమ్మెల్యే కన్నబాబు రాజు

**మునగపాక, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** నాగవరంసచివాలయ పరిధిలోని 20 కోట్ల 77 లక్షలరూపాయలతో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే కన్నబాబురాజు స్పష్టం చేశారు. నాగవరం సచివాలయంలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్ర ప్రదేశ్ కు జగన్ మళ్లీ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా నాగవరం సచివాలయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరాలను అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ నేరుగా ప్రజలకే నాలుగు కోట్ల 69 లక్షల రూపాయలు సంక్షేమ పథకాలు కింద అందజేశారని, 16 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు చేశారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ అది చేయకపోగా, హామీ ఇవ్వకుండానే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వచ్చిన వెంటనే డ్వాక్రా మహిళల రుణాలను ఆసరా పథకం కింద మాఫీ చేశారని గుర్తు చేశారు. ఒక్క నాగవరం సచివాలయ పరిధిలోనే ఆసరా పథకం కింద కోటి 30 లక్షల రూపాయలు రుణమాఫీ మహిళలకు జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఇన్ని చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై లేదా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్యా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమార్ వర్మ ఎంపిపీ మళ్ల జయలక్ష్మి జెడ్పిటిసి పెంటకోట సోంబాబు, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, సర్పంచులు పాలిపిని రవణమ్మ, ఇందలహేమలతనాయుడు, కాంద్రేగుల నూకరాజు, కిలాడిదేములు, ఎంపిటీ సీలుసూరిశెట్టి రాముబి గణేష్, మరి సారమణ, కోనపల్లి రామ్మోహన్రావు పిల్లి అప్పారావు ఇందల రమేష్, ఎంపీడీవో మన్మధరావు ఈవోపీఆర్డి వెంకటలక్ష్మి, కరనం కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దయానంద్



**విజయనగరం టౌన్, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా జిల్లాకు చెందిన కె.దయానంద్ ను పార్టీ నియమించింది. రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ ఆర్.మణినాయుడు బుధవారం ప్రకటించిన రాష్ట్ర కమిటీలో అధికార ప్రతినిధిగా తనకు చోటు కల్పించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయనని, పార్టీ గొంతుకను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కీలకమైన బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఇంచార్జి మణినాయుడుకు రాష్ట్ర కన్వీనర్ సీర రమేష్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులతో బాటు జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలిపారు.

# తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు చేయాలి

## - అధికారులకు జెడ్పీ ఛైర్మన్ సూచన
## - జిల్లా కలెక్టర్, జె.సి.లతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** తుఫాను ప్రభావంతో కురిసి న భారీవర్షాల కారణంగా జిల్లాలో రైతుల వద్ద నుంచి తడిసిన, రంగుమారి న ధా న్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను ఆదుకొనేందుకు వీలుగా నిబంధనలు సడలించే అవకాశం వున్నందున జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే టపుడు వాటిని కొనుగోలు చేసే సమయంలో తడిసిన, రంగుమారిన ధాన్యం తిరస్క రించకుండా కొనుగోలు చేసేలా ఆదేశాలివ్వాలన్నా రు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు కుప్పలుగా నిల్వ చేసిన ధాన్యం కొంతమే రకు దెబ్బతిన్నదని, యీ ధాన్యం కొనుగోలుచేసి రైతులను ఆదుకోవలసి వుందన్నా రు. ధాన్యం కొనుగోలు విషయమై జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు గురు వారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మ యూర్ అశోక్ తదితరులతో సమావే శమై చర్చించారు. జిల్లాలో కొన్ని మండలా ల్లో భారీవర్షాల కారణంగా పొలాల్లో కుప్పలుగా వేసి వున్న వరి పంట కొంతమేర కు దెబ్బతిన్నదని, తేమ శాతం విష యంలో కొంతమేరకు నిబంధనలు సడలించి కొనుగోలు చేయాల్సి వుందన్నారు. వారం రోజుల అనంతరం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే అవకాశం వున్నందున కొనుగోలు కేంద్రాల న్నింటినీ వెంటనే తెరచి సిద్ధం చేయా లని పౌరసరఫరాల సంస్థ అధికారు లకు సూచించారు. జిల్లాలో తడిసిన, రంగు మా రిన ధాన్యం కొనుగోలు విషయం లో రైతాంగానికి నష్టం జరకకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు వెంట నే చర్యలు చేపడదామన్నారు సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ రామారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మీనా కుమారి పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

## మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ



**మాకవరపాలెం, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. వైసిపి మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఇతర నాయకులతో మాకవరపాలెంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. మిచాంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్నివిధాలా అడుకుంటుందన్నారు. ఏ ఒక్క రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీఎం జగన్ మోహన్రెడ్డి ఆదేశాలతో గత మూడు రోజుల నుంచి వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు నష్టంపై అంచనా వేస్తున్నారన్నారు. పంట రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా రైతులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. వర్షం తగ్గుముఖం పట్టినందున పంటనష్టం పూర్తిస్థాయిలో తెలిసే అవకాశం ఉందన్నారు. అన్ని గ్రామాల్లోనూ అధికారులు నష్టంపై విచారణ చేపట్టారన్నారు. వర్షానికి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ప్రకఅతి విపత్తును ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాజారావు, వైసీపీ జిల్లా కార్యదర్శి బడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం, పీఏసీఎస్ ఛైర్ పర్సన్ పాశపు నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తుపాన్తో రైతుకు తీవ్ర నష్టం



**గొలుగొండ, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** మిచౌంగ్ తుఫాను బీభత్సంతో మండలంలో వందలాది ఎకరాల వరిపంటకు తీవ్ర నష్టం ఏర్పడింది. ఇప్పటివరకు పంటలు వేసినప్పుడు నుండి సరైన వర్షాలు లేక పంటలు దిగుబడి సరిగ్గా వస్తుందో రాదో అనే ఆందోళనతో ఉన్న రైతాంగాన్ని కి కొద్దిగా పంట చేతికి వస్తున్న సమయంలో తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం వరి పొలాలన్నీ నీట మునిగి ఉండిపోవడంతో అవి మొలకెత్తడంతో పూర్తిగా పాడైపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారి యంత్రాంగం సత్వరమే స్పందించి మండలంలో ఏ మేరకు రైతులు వరి పంటలు మరియు ఇతర పంటలు రూపంలో నష్టపోయారో నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు అందించే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతున్నారు. లేకుంటే వచ్చే ఏడాది నుండి పంటలు వేసే పరిస్థితి ఉండదని ఆందోళన చెందుతున్నారు.

# సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాలివ్వండి

## జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపు

**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** సైనికుల త్యాగాల ఫలితంగానే దేశంలో మనంతా ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. వారు ఎండనకా, వాననకా ఎన్నో కష్టాలకోర్చి సరిహద్దుల్లో రాత్రీపగలూ పహారా కాస్తూ, మన దేశాన్ని రక్షిస్తున్నారని కొనియాడారు. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా, సైనికుల సంక్షేమం కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గురువారం ప్రారంభించారు. పతాకనిధి జెండాను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. సైనిక దళాలు చూపించే మొక్కవోని దీక్ష, త్యాగం, దేశభక్తి, సాహసాల పట్ల దేశం ఎల్లప్పుడూ గర్వపడుతోందని పేర్కొన్నారు. మన సైనిక దళాలకు దేశ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. సాహసోపేత వీర జవాన్లకు వందనం సమర్పించి, వారి కుటుంబాలకు కాస్తయినా చేదోడుగా నిలిచేందుకు డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాలను సేకరించి, సైనికుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా విరాళాల సేకరణ ప్రారంభిస్తున్నామని, ఎన్సిసి కేడెట్లు తమ వద్దకు వచ్చినప్పుడు, ప్రజలు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి కృష్ణారావు మాట్లాడుతూ, సాయుధ దళాల సంక్షేమ నిధికి దాదాపు నెలరోజులపాటు దేశ వ్యాప్తంగా విరాళాలను సేకరించడం జరుగుతుందని చెప్పారు. తమ వద్దకు వచ్చే ఎన్సిసి కేడెట్లకు నగదు రూపంలో విరాళాలు ఇవ్వవచ్చునని, లేదా జిల్లా సైనిక సంక్షేమాధికారి, విజయనగరం పేరుమీద చెక్కులను లేదా స్టేట్బ్యాంకు ఖాతా నెంబరు 52065221666, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐఎన్0020931 లో నేరుగా జమ చేయవచ్చునని సూచించారు. వచ్చిన విరాళాలను సైనికులకు, వారి కుటుంబాలకు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. పతాక నిధికి అందించే విరాళాలకు పన్ను రాయితీ కూడా ఉంటుందని వివరించారు. గరవిడి ఫేకర్ యాజమాన్యం విరాళంగా ఇచ్చిన రూ. 11వేల చెక్కును ఆ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.ఎన్.మూర్తి ఈ సందర్భంగా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎం.కృష్ణారావు, ఎన్సిసి బాలికల బెటాలియన్ నుంచి కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఇంకా సబ్. సి.హుస్సేనయ్య తదితరులతోపాటు సైనిక సంక్షేమ సంఘాల నాయకులు, మాజీ సైనికులు, ఎన్సిసి కేడెట్లు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అభిమాని ఫ్లెక్సీలు ఏర్పాటు

## గొట్టివలసలో ఏర్పాటు చేసిన అభిమాని వెంకటనాయుడు



**గరుగుబిల్లి, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న నేప థ్యంలో మండల పరిధిలోని గొట్టివలస గ్రామానికి చెందిన అభిమాని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గొట్టివలస గ్రామానికి చెందిన మరడ వెంకటనా యుడు గతంలో హైదరాబా దులో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. హైదరా బాదులో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అభిమానిగా మా రారు. అయితే హైదరాబాదులో ఉన్న వెంకటనాయుడు గడి చిన కొద్ది సంవత్సరాల క్రితం తన స్వగ్రామం గొట్టివలస వచ్చి చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన అభిమాన నేత ఈరోజు ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తుండడంతో గొట్టివలస జంక్ష న్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పలువురు ఆసక్తి గాచూశారు.

# చేపల చెరువును తలపిస్తున్న అనకాపల్లి - చోడవరం రోడ్.

**జిల్లాలో గల మంత్రులు తక్షణం మరమ్మత్తులు చేపట్టేందుకు కృషి చేయాలి.**

**- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు డిమాండ్.**

**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 7, మేజర్ న్యూస్:** చేపల చెరువును తలపిస్తున్న అనకాపల్లి - చోడవరం రోడ్ ను తక్షణమే మరమత్తులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. గురువారం చోడవరం రోడ్ లో గల వర్షపు నీటితో గుంటల్లో సీపీఐ నాయకులు దిగి నిరసన తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అమర్నాథ్ నియోజిక వర్గంలో రోడ్లు చెరువులు గా మారిపోయి ప్రయాణికులు నిరంతరం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖయమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ ఈ రోడ్డులో ప్రయాణం చేసినప్పుడు వాళ్ళ కళ్ళకు దారుణంగా గుంతల పడ్డ రోడ్లు కనపడలేదా? అని దొరబాబు ప్రశ్నించారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని జగన్ ప్రభుత్వం అవసరం ఎందుకో చెప్పాలని జిల్లా అధికార ప్రతినిధులను నిలదీశారు. వాలంటరీ వ్యవస్థ, గ్రామ సచివాలయం సిబ్బందితో మొక్కుబడి కార్యక్రమాలు తప్ప ప్రజలకు అవసరమైన ఒక్క మంచి పనైనా చేయలేకపోయారని దొరబాబు విమర్శించారు. కబ్జాల వేట, కాసుల కక్కుర్తి మీద ఉన్న శ్రద్ధ మంత్రి అమర్నాథ్ కి ప్రజల సంక్షేమం పై లేదని విమర్శించారు. రోడ్లు బాగుచేయకపోతే రానున్న ఎన్నికల్లో రోడ్లు మీద ఉన్న గుంటల్లో మంత్రికి చేపల వేట తప్పదన్నారు. తక్షణమే ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తుల పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వియ్యపూ రాజు, కోరిబిల్లి శంకరరావు, పప్పల ఈశ్వరరావు, నరాలసెట్టి సత్యారావు, వీయ్యాపు రమణ తదితరుల పాల్గొన్నారు.



## అనకాపల్లి-అల్లూరి

### చోడవరం నియోజకవర్గంలో 12న బస్సు యాత్ర

### ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం డిసెంబర్ 7 మేజర్ న్యూస్ : చోడవరం నియోజకవర్గంలో వాయిదా పడిన సామాజిక సాధికార బస్సు యాత్ర తిరిగి ఈ నెల 12 నిర్వహించనున్న మని చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . చోడవరం నియోజకవర్గంలో ఈనెల 5న బస్సు యాత్ర నిర్వహించేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే అయితే తుఫాన్ కారణంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు . తిరిగి 12న నిర్వహించేందుకు నిర్ణయించమని ఆయన పేర్కొన్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 12 న రోలుగుంటలో 9 గంటలకు ప్రెస్ మీట్ ఉంటుందన్నారు అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి కొత్తకోట లో నాడు నేడు నిధులతో పూర్తయిన పాఠశాల భవనాలను మంత్రుల బృందం పరిశీలిస్తుందని వివరించారు అనంతరం బుచ్చయ్యపేట మండలం వడ్డాది లో బహిరంగ సమావేశం యధావిధిగా నిర్వహిస్తామని తెలిపారు.

## తెలంగాణ ఎన్నికలు గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు,

తగరపువలస డిసెంబర్ 7 మేజర్ న్యూస్..చిట్టివలసజ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం వెల్లడి. తెలంగాణ ప్రాంత ప్రజలు విజ్ఞులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను 2 గా తెలంగాణ, ఆంధ్రను విడదీసినందువలన నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కోల్పోని దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ ఈసారి తెలంగాణ ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఓటుతో ప్రజా తీర్పునిచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరిపి ఆ ప్రజల సమస్యలను పరిష్కరించాలి,కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు చేసుకోకుండాతెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకులు పనిచేసినందున ఆ ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు విభజన లో తెలంగాణ నుండి, %ూ% కి రావలసిన పంపకాలలో తెలంగాణ ప్రభుత్వంను%శీ%డి ఇవ్వవలసిన వన్నీ నేటికిఇవ్వలేదు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత,%ూ% కి రావలసిన నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచినందుకు అభినందనలు తెలుపుతున్నాం. అని చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం తెలియజేసారు.

## నష్టపోయిన గిరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సురేంద్ర**

దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మిచౌంగ్ తుఫాన్ ప్రభావం కారణంగా వివిధ పంటలు కోల్పోయిన గిరి రైతులను ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె సురేంద్ర డిమాండ్ చేశారు. మండలంలోని కంద్రుం పంచాయితీ జాకర వలస గ్రామంలో గురువారం సిపిఎం బృందం సందర్శించి, తుపాన్ కారణంగా కోల్పోయిన వరి పంట పొలాలను, రాజ్మా ,వలిసెలు, బబ్బర్లు, చోళ్ళు, చిక్కుడు పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ తుపాను కారణంగా వరి, చోళ్ళు, రాజ్మా, బొబ్బర్లు భస్తర్ పిక్కలు తోపాటు పళ్ళ రకాల కూరగాయల పంటలు వర్షానికి నీట మునిగి పూర్తిగా పాడైపోయాయన్నారు. చేతి కంది వచ్చిన పంట వర్షాల కారణంగా పాడవడంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోకపోతే రైతులకు ఆకలి చావులు తప్పదని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన గిరి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకుడు టి సూర్యనారాయణ, కే రామచందర్, గిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గ్యాస్ ఏజెన్సీ కట్టెలతో వంట చేస్తుంటే పొగ కాలుష్యం



నాతవరం,డిసెంబర్ 7 మేజర్న్యూస్: భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గత మూడు సం. క్రితం దేశ బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని కట్టెలతో వంట చేస్తుంటే పొగ కాలుష్యం వల్ల భయంకరమైన వ్యాధులు వస్తుండడంతో .. వారి ఆరోగ్య క్షేమం కొరకు ఉజ్వల యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది . గతంలో చాలా పారదర్శకంగానే జరిగింది. కానీ ఈ మధ్య కాలంలో అధికార వైఎస్సార్ పార్టీ గ్రామ నాయకులు ఒక్కో పేద లబ్ధిదారుల నుండి ఒక వెయ్యి రూపాయల నుండి రెండు వేల రూపాయల వరకు వసూల్ చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని నాతవరం మండల బీజేపీ అధ్యక్షుడు లాలం వెంకట రమణా రావు ఆగ్రహం వ్యక్తంచేశారు . దీనికి స్థానిక గ్యాస్ ఏజెన్సీ వారు సహకరిస్తున్నారని తెలుస్తుంది . లబ్ధిదారుల నుండి వాగ్మూలము తీసుకుని మా బీజేపీ జిల్లా ..రాష్ట్ర నాయకుల ద్వారా త్వరలోనే కేంద్ర రసాయనాల మంత్రి వర్యుల దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు . లబ్ధిదారులు ఎవరికి ఇటువంటి డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు . ఎవరైనా కానీ ఇబ్బంది పెడితే . 9849257448 ఈ నెంబరుకు ఫోన్ చెప్పాలని లాలం వెంకట రమణా రావు తెలియజేసారు .

## జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో నగర మేయర్

ఆరిలోవ,,డిసెంబర్ 7, మేజర్ న్యూస్ : పేద ప్రజల అభ్యుదయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అందుకు మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలని నగర ప్రజలు కోరుకున్నట్లు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం గురువారం ఆమె ఆరిలోవ 11వ వార్డు బాలాజీ నగర్ సచివాలయం వద్ద జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుత రాష్ట్రంలో ఆనాటి పరిస్థితులను పాదయాత్రలో కల్లారా చూసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రతి సంక్షేమ పథకం నూరు శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి మన జగనన్న అని మేయర్ కొనియాడారు. రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. దేశ చరిత్రలోనే సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు మరింత దగ్గరగా సేవల అందించడం జరుగుతుందని దీనికి కారణం మన జగనన్నని తెలిపారు. ప్రతి ఒకటవ తేదీ తెల్లవారుజామునే అవ్వకు తాతకు పింఛన్ అందించడం తోపాటు ఇంటి వద్దకే రేషన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే గ్రామ వార్డు సచివాలయం ద్వారా ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే సంక్షేమ పథకాలతో పాటు కోట్లాది రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు.

## పంట నష్టంపై రైతు భరోసా కేంద్రాలకు సమాచారం ఇవ్వాలి

**- వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు**

**- వరి పంటలను పరిశీలించిన వైసీపీ నాయకులు**



దేవరాపల్లి, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ ) : మండలంలోని పంట నష్టం జరిగిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు సమాచారం అందించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు భాస్కర రావు తో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు, యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరినాయుడు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల్లోనీ రైతు భరోసా కేంద్రంలో ఉన్న వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు వెంటబెట్టుకొని మిచాంగ్ తుఫాన్ కారణంగా మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో 600 ఎకరాల్లో పంట పొలాల్లో నీట మునిగి, పండి కోతలకు సిద్ధంగా ఉన్న వరిసెలు, పక్కవానికి వచ్చి కోతలు కోసిన వరి పంట పొలాల్లో ఉండిపోయి, నేటి మునిగిపోయి మొక్కలు నాటి పోతున్న రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని, రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గాలి వెంకునాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు దేముడి నాయుడు, చలుమూరు చంద్రమోహన్, పోతల రఘు, రొంగలి నారాయణమ్మ తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయానికి కంప్యూటర్,ప్రింటర్ వితరణ



**పాయకరావుపేట డిసెంబర్ 7,మేజర్న్యూస్:**పాయకరావుపేట గ్రంథా లయానికి గురువారం డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్, ప్రింటర్ వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో గతంలో ఉన్న కంప్యూటర్ పాడైపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమస్యను డెక్కన్ కంపెనీ వారికి తెలపగా వెంటనే స్పందించి విద్యార్థుల కొరకు కంప్యూటర్, ప్రింటర్ ను అందించడం చాలా సంతోషకరమని అన్నారు.అనంతరం డెక్కన్ కంపెనీ ప్రతినిధి వెంకటపతి రాజును తోట నగేష్ శాలువ తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి వామల శ్రీను,మేడిశెట్టి శ్రీను,ఎన్.టి సీతారామమూర్తి,ఎస్. సీతారామమూర్తి,జెర్రిపోతుల జోగారావు పాల్గొన్నారు.

## నైపుణ్య కళాశాల్లో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత కోర్సుల్లో ఉచిత శిక్షణ..

విశాఖపట్నం,డిసెంబర్ 7: సెమ్స్, సీడాప్, ఏపీఎస్ఎస్డీసీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్య కళాశాలల్లో 18నుంచి 23ఏళ్ల వయస్సుండి, ఐటీఐలో వెల్డర్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు వెల్డింగ్ కోర్సులో 4 నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి సౌకర్యం కల్పించనున్నారు. శిక్షణ పొందిన వారికి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కూడా కల్పించబడునని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి (డీఎస్డీవో) కె. సాయి కృష్ణా చైతన్య, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్ (సెమ్స్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో) కమాండర్ గోపీ కృష్ణ శివ్వం ఓ ప్రకటనలో తెలియజేశారు. మారిటైం అండ్ షిప్ బిల్డింగ్, అనుబంధ ఇండస్ట్రీస్లో మానవ వనరుల శిక్షణ, సాంకేతిక అభివృద్ధి, అకడమిక్స్ సేవలకు సెమ్స్ అంకితమైన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం స్థాపించిన ఆ సంస్థే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్ (సెమ్స్), సీడాప్ అన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆసక్తి ఉన్న అభ్యర్థులంతా ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు విశాఖలోని సింధియా కూడలిలో ఉన్న సెమ్స్ కేంద్రంలో గానీ, 8500687750 ఫోన్ నంబర్లో గానీ సంప్రదించొచ్చని వారంతా కోరారు.

## మొట్టమొదటి సారిగా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా కార్యక్రమం



**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

**- ఆడుదాం ఆంధ్ర గోడపత్రిక ఆవిష్కరణ**

దేవరాపల్లి, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) : క్రీడలు ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సహించడం, ప్రతిభవంతులైన క్రీడాకారులను కనుగొని వారికి పెద్ద వేదికను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిచయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామంలో గురువారం ఆడుదాం ఆంధ్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందన్నారు.15 ఏళ్ల పైబడిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన పురుషులు, మహిళలు అర్హులని, ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రభుత్వం నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తేజ కరమైన బహుమతులు అందజేస్తుందన్నారు. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకు టోర్నమెంట్ నిర్వహించనున్నామని, ఆసక్తి కలిగిన వారు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా లేదా సమీపంలోని సచివాలయంలో పూర్తిస్థాయి వివరాలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎల్.వి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పోతల శంకరరావు, చల్లా నాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కాలనీ మురికి కాలువల సమస్యకు తాత్కాలిక పరిష్కారం

పాయకరావుపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్.మీచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని లింగాల తోట కాలనీలో మురికి కాలువలో వర్షపు నీరు చేరి పొంగి వర్షపు నీరు రోడ్డుమీద నిలిచిపోవడంతో పాటు,కాలనీ లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిశీలించిన జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ సమస్యను పంచాయతీ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు స్పందించిన పాలకవర్గం దగ్గరుండి జెసిబి సహాయంతో డ్రైనేజీలో చేరుకున్న వర్షపు నీరుని బయటికి వెళ్లే ఏర్పాటు చేశారు.వర్షం పడిన ప్రతిసారి డ్రైనేజీలు కూరుకుపోయి వర్షపు నీరు రోడ్డు మీదకు, ఇళ్లల్లోకి చేరుకుంటుందని ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని తోట నగేష్ పాలకవర్గాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, సర్పంచ్ గారా ప్రసాద్, ఉప సర్పంచ్ జగతా శ్రీను,వార్డ్ మెంబర్ జగతా శ్రీను,పెంకే శ్రీను, కువల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నివాస గృహాలు కూలిన వారిని ఆదుకోవాలి



**దుంబ్రిగుడ డిసెంబర్ 7,మేజర్న్యూస్:** మిచౌంగ్ తుపాను కారణంగా నివాస గృహాలు కూలిన బాదితులను ప్రభుత్వం అర్థిక సాయం చేసే ఆదుకోవాలని అరుకు పంచాయతీ సర్పంచ్ జీ శారద డిమాండ్ చేశారు. మండలంలోని అరకు పంచాయతీ అరకు సంతబయలు గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి ఇద్దరు గిరిజనుల నివాస గృహాలు కూలిపోవడంతో గురువారం సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తల దాచుకోవడానికి ఉన్న చిన్న ఇల్లులు కూలిపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారు నిరుపేదలు కావడంతో పునార్నిర్మించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే అధికారులు, ప్రభుత్వం సర్వే నిర్వహించి గృహాలు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఐ ఉద్యోగుల రక్తదానం

విశాఖపట్నం, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ : వి నగరంలోని విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్, హెల్పింగ్ హార్ట్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, రోటరీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) కార్యాలయంలో ఉద్యోగులు బుధవారం రక్తదానం చేశారు. కార్యక్రమంలో విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్ అండ్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఎస్.రాజకుమారి, కందాళ ఛాయా, సురేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతులకు సరైన న్యాయం జరగక పోతే టీడీపీ ఆంధోళన**

**మండల టీడీపీ నాయకులు హెచ్చరిక**



పద్మనాభం, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ : మిచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, మండల యూత్ అధ్యక్షుడు కాళ్ల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారితో పాటు సీనియర్ నాయకులు నందీశ్వరరావు,కాళ్ల శ్రీను ,యువ నాయకులు నల్లి గణేష్ తుఫాను వల్ల పంటలు దెబ్బతిన్న మద్దిగ్రామం, బాందేవుపురపం, విలాసఖానపాలెం, కృష్ణాపురం, పాండ్రంగి గ్రామాలలో పర్యటించి వరిపంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. తడిసి ముద్దైన వరి పంటను పరిశీలించారు. పంటకు పెట్టిన పెట్టుబడులను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేఖర్లతో మాట్లాడుతూ తుఫాను వల్ల ముఖ్యంగా వరి పంటను రైతులు నష్టపోయారని, నోటివరకు వచ్చిన పంట నీట మునిగి పోవడతో రైతుల వదనాలలో ఆనందం కరవైందని వారు అన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారని వారు అన్నారు. అయితే ఎకరానికి సుమారు పాతిక వేల నుండి ముప్పు ముప్పై వేల రూపాయలను నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. తూఫాను రైతులకు సరైన న్యాయం ప్రభుత్వం చేయకపోతే టీడీపీ ఆంధోళన చేపడుతుందని వారు అన్నారు. అలాగే దెబ్బతిన్న వాణిజ్య పంటలకు కూడా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన



దేవరాపల్లి, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని జడ్పిటిసి కర్రీ సత్యం అన్నారు.మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలి, జగనన్న మా నమ్మకం -మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి జెండాను ఆవిష్కరించిన జడ్పీటిసి కర్రి సత్యం మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నూటికి నూరు శాతం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ కి దక్కుతుందన్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు నాయకత్వంలో మాడుగుల నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి చెందడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు,మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు , స్థానిక సర్పంచ్ కర్రి సూరి నాయుడు , ఎంపీటీసీ పంచాద సింహచలంనాయుడు,వైస్ ఎం.పి.పి ఊర్రోకుల గంగా భావని ,జె ఎస్ సి కన్వీనర్ కె.వి రమణ,వార్డ్ మెంబర్స్, సచివాలయం కన్వీనర్లు,వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**మునగపాక, డిసెంబర్ 7, మేజర్న్యూస్:** తుఫాను కారణంగా నీట మునిగిన పంట పొలాలను వ్యవసాయ అధికారులు గురువారం పరిశీలించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం రామారావు మండల వ్యవసాయ అధికారిని జోష్నా కుమారి చూచుకొండ, గణపతి, మెల్లిపాక, యాదగిరి పాలెం తిమ్మరాజుపేట, మునగపాక గ్రామాలలో పర్యటించి ముంపు పొలాలను పరిశీలించారు.రైతులకు తగు సూచనలు చేశారు. అవకాశం ఉన్నంత మేరకు పంట భూములలో ఉన్న నీటిని బయటికి పంపించాలని ఉప్పు ద్రావకం పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి, వి ఏ ఏ లు సింధుజ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో విద్యాసాగర్ స్కూల్ విద్యార్థులు....



తగరపువలస డిసెంబర్ 7 మేజర్ న్యూస్...ఈ నెల, అనగా డిసెంబర్, 3వ తేదిన చిట్టివలస హైస్కూల్ గ్రౌండ్ లో, జిల్లాస్థాయి "అండర్-19 షూటింగ్ బాల్ " ఎంపికలు నిర్వహించబడ్డాయి. అందులో "విద్యాసాగర స్కూల్", భీమిలి, విద్యార్థులు కె. హారిక, పి. రోహిణి, వి. సాయి సంపత్ మరియు ఎస్. రామ్ చరణ్ ఈ క్రీడలో ప్రతిభ చాటారు, ఎంపిక అయ్యారు. ఈ విద్యార్థులు, ఈ నెల డిసెంబర్ 9, 10, 11 తేదిలలో రాష్ట్రస్థాయిలో గుంటూరు జిల్లా బాపట్ల గ్రామంలో షూటింగ్ బాల్ లో పాల్గొంటున్నారు. ఈ విద్యార్థులను మరియు స్కూల్ పి.యి.టి దినేష్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తూ విద్యా సాగర స్కూల్ ప్రెసిడెంట్ %ణతీ%. కె. సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ కె. శాంత మరియు డైరెక్టర్ కె.ఎల్. నరసింహ మూర్తి ఇలాంటి ఎన్నో విజయాలు చేకూరాలని ప్రోత్సహించారు.

# పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి



## అడిషనల్ సి.ఈ.ఓ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్: జిల్లాల్లో చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇప్పటివరకు పెండింగులో ఉన్న దరఖాస్తులపై దృష్టి సారించాలని అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్లను కోరారు. 10 మంది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు, వందేళ్లు నిండిన వాటిని పునః పరిశీలించి వారంలోగా ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ఎటువంటి పెండింగ్ లేకుండా ప్రత్యేక శ్రద్ద కనబరచాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్ దరఖాస్తులపై జిల్లా జాయింట్ కలెక్టర్లతో అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గురువారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో గత అక్టోబర్ 27 నుండి ఇప్పటివరకు 776 ఫారం - 8లు స్వీకరించామని, వాటిలో 705 పరిశీలించి గుర్తించామన్నారు. మిగిలిన 71 ఫారాల్లో ఇద్దరు ఎన్.ఆర్.ఐలు ఉన్నారని వీటితో పాటు ఫారం-7 దరఖాస్తులు 28 వచ్చాయని, వా టి లో 21 పరిశీలనలో ఉన్నాయని వివరించారు. పెండింగు దరఖాస్తులన్నీ వారం లోగా పూర్తిచేస్తామని అన్నారు. జిల్లాలో ఎటువంటి జంక్ కేరక్టర్లు లేవని జెసి వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ప్ర త్యేక ఉప కలెక్టర్లు, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

## పలు ప్రాంతాలలో ఓటరు జాబితాలో ఉన్న వారిని తొలగించండి

### జిల్లా కలెక్టర్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి



విశాఖపట్నం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి రెండు, అంతకు మించి ప్రాంతాల్లో ఓటు కలిగి ఉన్న అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి గురువారం వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయుకులు వినతి పత్రం ద్వారా తీయియజేశారు.కలెక్టర్ మల్లికార్జునను ఈరోజు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్,విశాఖ నార్త్ కన్వీనర్ కేకే రాజు, పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ ఆడారి ఆనంద్, వైస్సార్సీపీ నాయకులు రవిరెడ్డి, ఆళ్ళ శివ గణేష్,సారిపల్లి గోవింద్, కిరణ్, గిరి తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు

## మద్ది గ్రామంలో తూఫాన్ కూలిన ప్రహరీ



పద్మనాభం,డిసెంబర్ 7,మేజర్ న్యూస్ : గత మూడు రోజుల నుండి దంచికొట్టిన వర్షాలు వల్ల మండలంలో మద్దిగ్రామంలో దండోలు వారి కళ్లాలలో బుగత అప్పలనాయుడుకి చెందిన ఇంటి ప్రహరీగోడ బుధవారం అర్ధరాత్రి కూ లింది. దీంతో అప్పలనాయుడుకి ఏభై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని చె ప్పారు. దీనిని అధికారులు పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని బాదితుడు కోరారు.

## తుఫాన్‌కు దెబ్బతిన్న రబీ సీజన్ వరి, చోడి నారులు



పద్మనాభం,డిసెంబర్,7, మేజర్ న్యూస్ : మిచాంగ్ తుఫాను వల్ల దంచికొట్టిన బారీ వర్షాలు వల్ల మండలంలో పలు గ్రామాలలో రబీ సీజనుకు సంబందించి వేసిన వరి, చోడి నారులు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల కిందట వేసిన మొలకెత్తిన సమయంలో వర్షాలు కురవడంతో నీరు మడులలో నిల్వుండిపోయింది. దీంతో నారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. తిరిగి నారులు వేద్దామంటే విత్తనాలు కరవయ్యాయని రైతులు తెలిపారు. అధికారులు ,పాలకులు స్పందించి వరి, చోడి విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని రైతులు కోరారు.

## అయ్యప్ప స్వామి వారి సేవలో వైస్ యంపిపి కుటుంబం



**భీమునిపట్నం రూరల్, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్ :** భీమిలి మండలం, లక్ష్మీపురం పంచాయతీ (అయ్యప్ప స్వామి పీఠం) లో మంగళ వారం భీమిలి నియోజకవర్గం లో సుప్రసిద్ధ పీఠాల్లో ఒకటైన లక్ష్మీపురం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి పీఠం లో మంగళవారం పీఠాధిపతి గురు స్వామి గాడు తాతి నాయుడు నిత్య పూజోత్సవ అన్నసంతర్పణ కార్యక్రమం లో బాగంగా భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు వైస్ యంపిపి బోని బంగారు నాయుదు కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి సేవలో పాల్గొని వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య భక్తి శ్రద్ధలతో పూజ చేసి భవాని, స్వామి మాలాదారులు ఆయన స్వతహాగా ప్రసాదం వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా సొమ్ము పంపిణీ



**అరకులోయ, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన గొల్లోరి.గిరిబాబు(43) కుటుంబ సభ్యులకు వైఎస్సార్ భీమా సహాయ సొమ్మును చినలబుడు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం అందజేశారు. మండలంలోని చినలబుడు గ్రామానికి చెందిన గొల్లోరి.గిరిబాబు అనే గిరిజనుడు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో మృతుడి పేరిట వైఎస్సార్ బీమా సహాయ సొమ్ము కింద పదివేల రూపాయిలు విడుదలైంది. ఈ బీమా సహాయ సొమ్మును చినలబుడు పంచాయతీ సర్పంచ్ ఉపేంద్ర, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన యువ నాయకుడు మొష్యా. రంజిత్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి దురియా. నిర్మల, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అధికారిణి మల్లేశ్వరి, గ్రామ వార్డు వలంటీర్లు మొస్య. ఉల్లాస్, సింహాద్రి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# వుడా పార్కు అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టండి

### వివిధ విభాగాల అధికారులను ఆదేశించిన కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున

### పార్కు లోపల పలు ప్రాంతాల్లో పరిశీలన, తక్షణ చర్యలకు ఆదేశాలు



విశాఖపట్టణం, డిసెంబర్ 07 : వుడా పార్కు అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల తక్షణ మరమ్మతులు చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ఆదేశించారు. గురువారం స్థానిక వుడా పార్కును ఆకస్మికంగా సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. చిన్న పిల్లల ప్లే పార్కులో పలు ఆట పరికరాలు పాడైపోవటాన్ని గుర్తించిన ఆయన తక్షణ చర్యలు చేపట్టాలని, కొత్తవాటిని అమర్చాలని సూచించారు. పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. వెలగని విద్యుత్ దీపాలను మార్చి కొత్తవాటిని వేయాలని చెప్పారు. వర్షపు నీరు సులభంగా బయటకు పోయేలా డ్రెయిన్లను సరిగ్గా నిర్మించాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహణ లోపాలు లేకుండా సమన్వయం వహించాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, ఆహ్లాదకర వాతావరణంలో సందర్శకులు గడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ వైపు పార్కుకు ఆనుకొని ఉన్న గోడను పటిష్టం చేయాలని, అవసరమైతే ఎత్తు పెంచాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు.బాస్కెట్ బాల్, షటిల్ కోర్టుల మెరుగైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. లీజ్ విధానం లేదా మంత్లీ ప్రవేశ ఫీజు వసూలు విధానంపై దృష్టి సారించాలని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ తో పాటు వీఎంఆర్డీఏ సెక్రటరీ డి. కీర్తి, సీఈ, డీఎఫ్వో, ఎఫ్ఆర్వో ఇతర అధికారులు ఉన్నారు.

# మార్గశిర మాసోత్సవాలకు పక్కా ఏర్పాట్లు చేయాలి



## జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్

విశాఖపట్నం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 13నుండి 2024 జనవరి 11వరకు జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు పక్కాగా ఏర్పాట్లుచేయాలని జాయింట్ కలెక్టర్ మరియు సమన్వయ కమిటీ చైర్మన్ కె.యస్. విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాసోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా గత ఉత్సవాల కంటే మెరుగైన వసతులను కల్పించాలని సూచించారు. మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పారిశుద్యం, వైద్య శిబిరాలు, విద్యుత్ తదితర సదుపాయాలపై సంబంధిత శాఖాధికారులతో సమీక్షిస్తూ జెసి పలు సూచనలు చేశారుఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాత్కాలిక పోలీస్ ఠాణాతో పాటు గట్టి బందోబస్తును,మహిళా పోలీసులను కూడా ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారుఆలయ పరిసరాలతో పాటు వీధులలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, పారిశుధ్య పనులు గావించాలని అన్నారు.ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని, భక్తుల సౌకర్యార్ధం తాత్కాలిక మరుగుదొడ్లను ( మొబైల్ టాయిలెట్స్ ) అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటుచేసి, వాటిని ఎప్పటికపుడు శుభ్రపరచాలని చెప్పారు. మాంసం, మధ్యం విక్రయాలు లేకుండా చూడాలని జి.వి.ఎం.సి అధికారులను ఆదేశించారుదేవాలయం వద్ద నీటితో కూడిన అగ్నిమాపక శకటంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో నిప్పు ఆర్పే యంత్రాలను సిద్ధం చేయాలని, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని జిల్లా అగ్నిమాపక శాఖాధికారిని ఆదేశించారు.నిరంతరం తాగునీరు,విద్యుత్తు కొనసాగేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జెసి ఆదేశించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు ఆర్.టి.సి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రత్యేక దినాలైన గురువారాల్లో ఉదయం 06.00గం. ల నుండి రాత్రి 11.00గం.ల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్.టి.సి అధికారులకు తెలిపారు.ప్రథమ చికిత్స కౌంటర్లు మందులతో సహ ఉదయం 06.00గం.ల నుండి రాత్రి 11.00గం ల వరకు వైద్య శిబిరాలను నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో మత్తు పానియాల విక్రయాలు, వినియోగం లేకుండా సంచార బృందాలను ఏర్పాటుచేసి, ప్రత్యేక నిఘా గస్తీని ఏర్పాటుచేయాలని అబ్కారి శాఖాధికారులను కోరారు.దేవాలయం పరిసరాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదించాలని,ముఖ్యమైన గురువారాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని ఆలయ ఉప కమీషనర్ ను ఆదేశించారు. నెల రోజులు విశిష్ట, ప్రత్యేక, ఉచిత దర్శనాల కొరకు తగిన ఏర్పాట్లతో పాటు షామియానాలు, విద్యుత్ అలంకరణ ఏర్పాట్లుచేయాలన్నారు.ఈ సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్గశిర మాసోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం సహాయ కమీషనర్ మరియు కార్య నిర్వహణాధికారి కె.శిరీష, సహాయ కార్యనిర్వహణ అధికారి తిరుమల రావు, జి.వి.ఎం.సి అదనపు కమీషనర్ వై.శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం, సభ్యులు, పోలీస్, జివిఎంసి, రెవెన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నా

# సంక్షేమ భవనంగా విజేఎఫ్ ను తీర్చిదిద్దుతాం

## విజేఎఫ్ ఉపాధ్యక్షుడు అభ్యర్ధి రామకృష్ణ....



విశాఖపట్నం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్: వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందాక తమ కార్యవర్గం ప్రెస్ క్లబ్ ను పాత్రికేయుల సంక్షేమ భవనంగా తీర్చిదిద్దుతామని విజేఎఫ్ ఉపాధ్యక్షుడుగా పోటీ చేస్తున్న విశాలాంధ్ర పత్రిక బ్యూరో చీఫ్ పి. రామకృష్ణ అన్నారు. గురువారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఉపాధ్యక్ష పదవికి అనేకమంది జర్నలిస్టు మిత్రులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల అధికారి ప్రభాకర్ శర్మకు నామినేషన్ పత్రాలు అందజేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తానని, జర్నలిస్టులందరికీ బీమా సౌకర్యం కల్పిస్తామని ,అవినీతికి తావులేని పాలన అందిస్తామని తెలిపారు. కొత్త కార్యవర్గం ఎన్నికైన వెంటనే అర్హులైన వారందరికీ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కల్పిస్తామన్నారు. జర్నలిస్టుల పిల్లలందరికీ 50 శాతం స్కూల్స్ లో ఫీజు రాయితీ కోసం పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి ఆర్ .రామచంద్ర రావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్, స్థానిక పత్రికల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మనభూమి సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు బంగారు అశోక్, ఆర్ బ%శీ%టయ్యా, ఎర్రయ్య రెడ్డి, కసిరెడ్డి రమణ, సోమిరెడ్డి హరి, బాల ప్రసాద్, పివి రమణమూర్తి, రౌతు నాగరాజు, సిత్తి శ్రీనివాస్, చింతాడ వరప్రసాద్, తనికెళ్ల సంతోష్ కుమార్, ప్రకాష్, నేమాల అనిష్ కుమార్, గరికిన ఎల్లాజీ, మౌలానా, మెట్ట కృష్ణారావు, శ్రీనివాసరావు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు రవి, నిజం శ్రీను, సీనియర్ సబ్ ఎడిటర్ ధవళేశ్వరం రవికుమార్. మధురవాడ జర్నలిస్టులో రామనాయుడు పొట్నూరు రాము, పిల్ల విజయకుమార్, గాజువాక జర్నలిస్టులు కలం పోరాటం వాసు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు విస్సాకుమార్, కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో నగర మేయర్



విశాఖపట్నం డిసెంబర్ 7:-పేద ప్రజల అభ్యుదయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అందుకు మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలని నగర ప్రజలు కోరుకున్నట్లు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం గురువారం ఆమె ఆరిలోవ 11వ వార్డు బాలాజీ నగర్ సచివాలయం వద్ద జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుత రాష్ట్రంలో ఆనాటి పరిస్థితులను పాదయాత్రలో కల్లారా చూసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రతి సంక్షేమ పథకం నూరు శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి మన జగనన్న అని మేయర్ కొనియాడారు. రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. దేశ చరిత్రలోనే సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు మరింత దగ్గరగా సేవల అందించడం జరుగుతుందని దీనికీ కారణం మన జగనన్ననని తెలిపారు. ప్రతి ఒకటవ తేదీ తెల్లవారుజామునే అవ్వకు తాతకు పింఛన్ అందించడం తోపాటు ఇంటి వద్దకే రేషన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే గ్రామ వార్డు సచివాలయం ద్వారా ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే సంక్షేమ పథకాలతో పాటు కోట్లాది రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు.

# రాయిందొరవలసలోసంక్షేమ పథకాల బోర్డుఆవిష్కరణ

## ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు

గరుగుబిల్లి,డిసెంబర్ 7,మేజర్ న్యూస్: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు అన్నారు. మండల పరిధిలోని రాయిందొ రవలస గ్రామములో గురు వారం మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాల పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరణతో పాటు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామా రావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అందించలేని సంక్షేమ పథకాల ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉంటుందన్నారు.ఇచ్చిన మాట కన్నా ఎక్కువ సంక్షేమ పథ కాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో జి పైడితల్లి,ఈవోపీ ఆర్డి ఎల్ గోపాలరావు,వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాగాన మురళి,మువ్వల సింహాచలంనాయుడు,జాగాన తిరుపతిరావు,మండల సచి వాలయాల కన్వీనర్ బాణాల సురేష్, సచివాలయాల ఎం ఎల్ఓ పెరుమాళ్ళ వాసు ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతో సంక్షేమం సాధ్యం

### - ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**మెలియాపుట్టి, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** జగనన్నతోనే ప్రజలకు సంక్షేమం సాధ్యమని పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం పరశురాంపురం సచివాలయం పరిధిలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారుల జాబితా బోర్డును పరిశీలించి సచివాలయ పరిధిలో ఎంతోమంది లబ్ధిదారులకు ప్రభుత్వం న్యాయం చేకూరుతుందని తెలిపారు. అలాగే అందరికీ సమన్యాయ పాలన జగనన్నతో మాత్రమే సాధ్యమని కావున మళ్లీ రాష్ట్రానికి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో ఆపు బాబు నాటకం - జగనే మా నమ్మకం మరియు రావాలి జగన్ -కావాలి జగన్ అనే నినాదాలు చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పరశురాంపురం ప్రాథమిక పాఠశాలకు వెళ్లి పిల్లలతో ముచ్చటించారు. స్కూల్ భవనాన్ని మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పలు శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా జగన్ సర్కారు



అరకులోయ, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్: అరకులోయ నియోజకవర్గం పరిధిలోని బీంపోలు సమీపంలో గల లువ్వాగెడ్డలో వరద నీటి ఉధృతికి కొట్టుకుపోయిన ముగ్గురు మృతుల కుటుంబాలకు జగన్ సర్కారు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ తెలిపారు. అరకులోయ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ లువ్వాగెడ్డలో ప్రమాదవశాత్తు గల్లంతైన వారి కుటుంబాలను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. బాధిత గిరిజన కుటుంబాలకు తక్షణ సాయం కింద లక్ష రూపాయల వంతున అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయి శోకసముద్రంలో మునిగిపోయిన బాధిత కుటుంబీకులకు నష్టపరిహారం పెంచే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. మృతుల స్వగ్రామం సీతపాడు గ్రామాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గిరిజన ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలినడకన గురువారం సందర్శించి అక్కడి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చామన్నారు. కాశీపట్నంలో బుధవారం జరిగే వారపు సంతలో నిత్యవసర సరుకులు కొనుగోలు చేసుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతున్న సమయంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకున్నట్టు తెలిసిందని ఆయన చెప్పారు. గెడ్డలోని వరద నీటి ప్రవాహంలో ప్రాణాలు కోల్పోతామని ఊహించని అమాయక గిరిజనులు మిరియాల. కమల, గెమ్మెలి.లక్ష్మి,గెమ్మెలి.కుమార్ చీకటి పడక ముందే ఇంటికి వెళ్లాలన్న ఆత్రుతతో కర్రల సాయంతో గెడ్డ దాటబోయి ప్రాణాల మీదకు తెచ్చుకుని మృత్యువాత పడ్డారని ఆయన తెలిపారు. గల్లంతయిన వారి ఆచూకీ కోసం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతో పాటు రిస్క్ టీం గురువారం వేకువజాము నుంచి తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టడంతో రెండు మృతదేహాలు లభ్యమయ్యాయ న్నారు. గంటల కొలది జరిగిన గాలింపులో కొత్తవలస సమీపంలో లక్ష్మి అను పేరు గల మహిళ మృతదేహం లభ్యమయిందని ఆయన చెప్పారు. కాశీపట్నం వంతెన దగ్గర కుమార్ అనే గిరిజనుడి మృతదేహం లభ్యమయిందని, మిరియాల కమల మృదేహం కోసం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం రిస్క్ టీం గాలింపు చర్యలు ముమ్మరం చేశారని ఆయన తెలిపారు. తన నియోజకవర్గం పరిధిలో ఇటువంటి విషాదకర సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను లువ్వాకాజ్ వే స్థానంలో వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్టు అరకులోయ నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి. పాల్గుణ తెలిపారు.

## శ్రీ వడ్డిపోలమ్మ అమ్మవారిని దర్శించుకున్న యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్



విజయనగరం టౌన్ డిసెంబర్7(మేజర్ న్యూస్): విజయనగరం పట్టణం 19వ డివిజన్ లంకాపట్నంలో కొలువైన శ్రీశ్రీశ్రీ వడ్డి పోలమ్మ అమ్మవారిని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ గారు గురువారం దర్శించుకుని, అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వడ్డిపోలమ్మ అమ్మవారి సంబరాల సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు లంకాపట్నం చేరుకున్న యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ విక్రమ్ గారికి పొట్నూరు వెంకటరాజు, పద్మావతి దంపతులు మరియు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో బొడ్డు రమణ బాబు,హంస శ్రీనివాసరావు,సాదు కృష్ణ, పొడుగు పైడిరాజు,కమిటీ సభ్యులు,స్థానిక యువత, పాల్గొన్నారు.

